క్లుప్తంగా

మధ్యాహ్న భోజనం తనిఖీ



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ స్వరూప

బనగానపల్లె రూరల్ : మండలంలోని బీరవోలు గ్రామం ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ స్వరూప బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. హెచ్‌ఎం వెంకటరెడ్డితో మాట్లాడి రికార్డులను తనిఖీ చేశారు.

సాగు భూములకు హక్కులు కల్పించాలి

బేతంచెర్ల: తాము సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలని మండల పరిధిలోని ముసలాయిచెరువు గ్రామానికి చెందిన రైతులు మునిస్వామి, రంగస్వామి, దేవరాజు, పుల్లయ్య, రామూర్తి , శేఖర్ కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీటీ సత్యదీప్‌కు తమ సమస్యను రైతులు విన్నవించారు. ఎనభైఏళ్లుగా తమ పెద్దల కాలం నుంచి సర్వే నంబర్ 699–710లోని భూములను సాగు చేసుకుంటున్నామన్నారు. ఆ భూములకు హక్కులు కల్పించి, పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తిరుపాలు, పరమేష్, వెంకటేశ్వర్లు, భాస్కర్, శేఖర్ పాల్గొన్నారు.

జలసిరి పంపుసెట్ల పరిశీలన

బనగానపల్లె రూరల్ : మండలంలోని పండ్లాపురం గ్రామంలో నిల్వ ఉంచిన జలసిరి పథకం కింద మంజూరైన పంపుసెట్ పరికరాలను బుధవారం జిల్లా క్వాలిటీ కంట్రోల్ జూనియర్ అధికారి గంగాద్రి బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ జలసిరి పథకం కింద బోర్లు వేయించుకున్న 32 మంది రైతులకు పంపుసెట్స్‌తో పాటు పైపులు, కెబుల్ వైర్, ప్యానెల్ బోర్డు తదితర మొత్తం మెటీరియల్స్ మంజూరు అయ్యాయన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా గురువారం రైతులకు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

18న గుండంలో ప్రత్యేక పూజలు

కొలిమిగుండ్ల: కార్తీక మాసం సందర్భంగా కోర్నపల్లె సమీపంలోని గుండం ఆంజనేయ స్వామి ఆలయంలో మొదటి శనివారాన్ని పురస్కరించుకొని ఈనెల 18న స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమ్మాయిపల్లె గ్రామస్తుల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజల అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహిస్తామన్నారు. మైలవరం క్రిష్టయ్య చెక్క భజన కళాకారుల బృందం చెక్కభజన ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకోవాలని కోరారు.

గిజూబాయి జయంతి

డోన్ టౌన్ : ప్రముఖ విద్యావేత్త గిజూబాయి జయంతిని పురస్కరించుకొని స్థానిక పాతపేట హైస్కూల్లో హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆయన చిత్ర పటానికి పూల మాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగటి కల, తల్లితండ్రుల తలనొప్పి లాంటి అనేక కథనాలు రచించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివప్రసాద్, వెంకటరమణ, వెంకటలక్ష్మీ, మధుసూదనరెడ్డి, భూకాంతరెడ్డి, సుభాన్, శ్రీనివాసులు, లీలావతమ్మ, దేవేంద్రప్ప, లక్ష్మీ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ బిస్కెట్ల పంపిణీ



బిస్కెట్లు అందజేస్తున్న దృశ్యం

డోన్: సరైన వేళలో పోషకాహారం, మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే క్షయ వ్యాధి భారిన పడకుండా కాపాడుకోవచ్చునని మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్ తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలోని టీబీ యూనిట్‌లో బుధవారం 29 మందికి పవర్‌గ్రిడ్ ఆర్థిక సాయంతో న్యూట్రిషన్ ఫుడ్ బిస్కెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ముజ్మల్, డాక్టర్ సుకుమార్, డాక్టర్ గోపాల్, ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్లు అరుణ్‌కుమార్, ఖరీముల్లా, షాధిఖాన అధ్యక్షుడు దస్తగిరి, హెల్త్ ఎడ్యుకేటర్ ఫాతిమా, వైసిపి కార్యకర్త అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురిపై బైండోవర్ కేసు

కోవెలకుంట్ల: మండలంలోని రేవనూరు గ్రామానికి చెందిన నలుగురిపై బుధవారం బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కల్పన తెలిపారు. నారాయణ, నారాయణమ్మ, సత్యం, లక్ష్మీదేవి తరుచూ గొడవ పడుతూ గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గించేలా ప్రవర్తిస్తున్నారన్నారు. ముందు జాగ్రత్తగా నలుగురిని బైండోవర్ చేసి కోవెలకుంట్ల తహసీల్దార్ పుష్పకుమారి ఎదుట హాజరు పరిచినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన జగన్

కోవెలకుంట్ల: ప్రజాసంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోవెలకుంట్ల మండలం గుళ్లదూర్తి గ్రామ సచివాలయ పరిధిలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ తోపాటు ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కరుణాకర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి, కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరా నాగార్జునరెడ్డి తదితరులు హాజరయ్యారు. ముందుగా సంక్షేమం, అభివృద్ధి పనుల వివరాల బోర్డులను ఆవిష్కరించి పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం గత నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వనివి అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో రూ. 32.82 కోట్లతో సంక్షేమ పథకాలు, రూ. 4.12 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని ఈఓపీఆర్డీ రాధిక తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, రవికుమార్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రుషికేశ్వరరెడ్డి, సావిత్రి, రమేష్, ఎంఈఓ వెంకటసుబ్బయ్య, వ్యవసాయాధికారి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

విద్య వైద్యరంగానికి పెద్దపీట

బనగానపల్లె : సీఎం వైఎస్ జగన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్య, వైద్యరంగానికి పెద్దపీట వేసినట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ వెంకటరమణ అధ్యక్షతన 'పల్లెకు పోదాం' 'ఏపీకి సీఎం జగన్ ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన ఫ్లెక్సీని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో మండల ఈఓఆర్ గురుప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నాయక్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, చాంద్‌బాషా జాన్‌సుధాకర్, కొండారెడ్డి, మహేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ



ఇల్లూరుకొత్తపేటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీరాములు



కార్యక్రమంలో మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి



బేతంచెర్ల యంబాయిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

అవుకు: ప్రజలకు మేలు చేస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని చెర్లోపల్లెలో ఈఓఆర్డీ రామకృష్ణవేణి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారన్నారన్నారు. అనంతరం చెర్లోపల్లె గ్రామానికి సంబంధించి సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. అలాగే సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి ఇంటింటికి తిరిగి నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా ప్రజలకు వర్తించిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీటీసీ చిన్న కంబగిరిస్వామి తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం

పేదల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు

డోన్ రూరల్ : పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని దేవరబండ గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావలంటే' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డ్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు చేకూరి లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు సీఎం జగనన్న అత్యధిక ప్రాధ్యానిచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని పెంచడంతోపాటు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చి రోగుల ఇళ్ల వద్దనే వైద్య సేవలు అందజేయిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వాదించాలని వారు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి, ఎంపీటీసీలు మహేశ్వరమ్మ, సుధాకర్‌యాదవ్, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, సర్వోత్తంరెడ్డి, రమణయాదవ్, చిరంజీవి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం కృషి

బేతంచెర్ల: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంకితభావంతో కృషి చేస్తున్నారని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమి కమిటీ సభ్యులు మూర్తుజావలి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ కృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని కమిషనర్ రమేష్ బాబు, కౌన్సిలర్ కోట్ల మధుసూదన్, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నాలుగున్నరేళ్ల పాలనలో సచివాలయ పరిధిలోఇ 38 సంక్షేమపథకాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన రూ.42 కోట్ల అభివృద్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు.

యంబాయి గ్రామంలో

మండల పరిధిలోని యంబాయిలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ దస్తగిరి బాబు, ఎంపీటీసీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పల్లెకు పోదాం, ఏపీకి జగనే ఎందుకు కవాలంటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఆవిష్కరించారు. నాలుగున్నరేళ్ల పాలనలో యంబాయిలో రూ. 24,67,62,434 సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసినట్లు ఎంపీపీ తెలిపారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గూని నాగరాజు, గోపాల్‌రెడ్డి, బాలుడు, వెంకట్రాముడు, డక్కి శేఖర్, భాస్కర్, రమేష్, మల్లీ, జశ్వంత్ రెడ్డి, మౌలాలీ, నాగేష్, శ్రీనివాసు, ఎద్దులన్న, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ తదితరులు

పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు

ప్యాపిలి: పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదర్శ పాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీ ఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గుడిపాడులో బుధవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రత్యక్ష, పరోక్షంగా గుడిపాడు గ్రామానికి సంబంధించి రూ.16,69,92,013 లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు గడ్డం భువనేశ్వర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పుల్లారెడ్డి, వెంకట్రామిరెడ్డి, చిన్న వెంకటరెడ్డి, నారాయణస్వామి, మల్లికార్జున, చంద్రశేఖర్, మహానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి వివరాల బోర్డ్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అన్ని వర్గాలకు న్యాయం

సంజామల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని గిద్దలూర్ వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల రామ చంద్ర రెడ్డి అన్నారు. బుధవారం సంజామల మండలం గిద్దలూరు సచివాలయంలో నిర్వహించిన పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో గ్రామానికి జరిగిన అభివృద్ధి వివరాల డిస్‌ప్లే బోర్డ్‌ను మండల పరిపాలన అధికారి విజయ కుమార్ రెడ్డి, అధికారులతో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మి ఉస్సేనమ్మ, ఎంపీటీసీ ఆదిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు, మధు సుధన్ రెడ్డి, బారెడ్డి దేశాయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పద్ధతులపై అవగాహన కల్పించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎన్ సీ వెంకటేశ్వర్లు

బనగానపల్లె రూరల్ : ప్రస్తుతం బెట్టపరిస్థితుల్లో రైతులు అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థానం సహాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మండలంలోని యాగంటిపల్లె గ్రామ సమీపంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)లో ప్రధాన సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మీ అధ్యక్షతన బెట్ట పరిస్థితుపై డివిజన్ స్థాయి వ్యవసాయశాఖ అధికారులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురిస్తే కొర్ర, రాగులు, శనగ మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలను ఈ నెల చివరి వరకు విత్తుకోవచ్చన్నారు. రైతులకు నానో యూరియా ఉపయోగాలను, వాటి వాడకాన్ని రైతులు క్షేత్ర స్థాయిలో ఉపయోగించుకొనేలా ప్రోత్సహించి, యూరియా కొరతను అధిక మించుకోవాలని సూచించారు. అనంతరం ఏడీఏలు వారి డివిజన్లలో సాగు చేసిన పంటలు, సమస్యలపై వివరించారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా వ్యవసాయశాఖ అధికారి టి మోహన్‌రావు, కర్నూలు జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మీ, కేవీకే బనవాసి ప్రధాన అధికారిణి డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవల్లో పాలుపంచుకోవాలి

డోన్ టౌన్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనలతో పాటు సమాజ సేవలోనూ పాలుపంచుకోవాలని డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సతీమణి ఝాన్సీరాణి తెలిపారు. కార్తీక మాసం పురస్కరించుకుని పట్టణ పోలీసు స్టేషన్ ఎదుట బుధవారం ఆమె అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృష్టికి మూలకర్త అయిన ఆ పరమేశ్వరునికి పీతిపాత్రమైన కార్తీక మాసంలో విశేష పూజలతో పాటు సమాజ సేవా కార్యక్రమాలు చేపడితే మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న ఝాన్సీరాణి

నేడు కమలపూరిలో 'వై ఏపీ నీడ్ జగన్'

సంజామల: మండల పరిధిలోని కమలపూరి గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. ముందుగా వివిధ సంక్షేమ పథకాల వివరాల బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన లబ్ధిని వివరిస్తామన్నారు. రాత్రి గ్రామంలోనే విడిది ఉంటుందని, వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని గుండం పిలువునిచ్చారు.

నేడు కలుగొట్లలో'పల్లెకు పోదాం'

కోవెలకుంట్ల: మండలంలోని కలుగొట్ల గ్రామ సచివాలయ పరిధిలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సయ్యదున్నీసా తెలిపారు. అధికార బృందాలు గ్రామాన్ని చేరుకుని ఆయా కుటుంబాలను సందర్శించి ప్రభుత్వ పనితీరు, ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తారన్నారు. అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు కైప గ్రామంలో..

బనగానపల్లె రూరల్ : మండలంలోని కైప గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

నేడు గుండ్లశింగవరంలో..

అవుకు: మండల పరిధిలోని గుండ్లశింగవరంలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డీ రామకృష్ణవేణి తెలిపారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొని గ్రామంలో ప్రజలులబ్ధి పొందిన వివరాల, అభివృద్ధికి చేసిన ఖర్చుల బోర్డును ఆవిష్కరిస్తామన్నారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలు ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించి, ఈకేవైసీ తీసుకుంటామని తెలిపారు.

వాహనాల వేలం పాట పూర్తి

కొలిమిగుండ్ల: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు బుధవారం స్టేషన్ ఆవరణలో ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో కోవెలకుంట్ల సీఐ రామాంజులు, ఎస్‌ఐ రమేష్‌రెడ్డి వేలంపాట నిర్వహించారు. ఆరు వాహనాలకు వేలం ద్వారా రూ.1.74 లక్షలు రాగా జీఎస్టీ రూ.22,650తో కలిపి మొత్తం రూ.196,650 ఆదాయం సమకూరింది. వాహనాలు దక్కించుకున్న వ్యక్తులకు డీఎస్పీ సర్టిఫికెట్లు అందజేశారు. రోడ్డు నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా డీఎస్పీ సూచించారు.

నాటుసారా విక్రేత అరెస్టు

బేతంచెర్ల: పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన నాగలక్ష్మి నాటు సారా విక్రయిస్తుండగా అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ శివ శంకర్ నాయక్ బుధవారం తెలిపారు. 10 లీటర్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



రూ.31.89లక్షలతో నిర్మించిన మంచినీటి ట్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బనగానపల్లె రూరల్ : ప్రజా సంక్షేమ, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. మండలంలోని బీరవోలు గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పల్లె శివలక్ష్మి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లె నాగేశ్వరరెడ్డి, ఓల్సు శ్రీనివాసరెడ్డి, మండ్ల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాలనలో జగనన్న విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందజేస్తూ పేదల ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడు శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్‌రెడ్డి, బెలుం బాలిరెడ్డి, శ్రీనివాసులు, పెద్ద నారాయణ శ్రీనివాస రెడ్డి, బాలుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.64.89లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

బీరవోలు గ్రామంలో శాశ్వతంగా తాగునీటి పరిష్కారం కోసం జల్‌జీవన్ పథకం కింద రూ.31.89లక్షలతో నిర్మించిన ఓహెచ్‌ఆర్ ట్యాంకు, సీఎండీఎఫ్ కింద రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు, ఎన్‌ఆర్‌జీఎస్ కింద రూ.13లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనం, రూ.15లక్షలతో నిర్మించిన ఉన్నత పాఠశాల ప్రహరీ ఎమ్మెల్యే కాటసాని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, తహసీల్దార్ కిశోర్ కుమార్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ ఉమాకాంత్‌రెడ్డి, ఏఈ సాయికృష్ణ, విద్యుత్ ఏఈ గర్జప్ప, ఎంఈఓ స్వరూప, ఈఓఆర్‌డీ గురుప్రసాద్, ఏపీఓ హరికృష్ణ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జమీల తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

డోన్ టౌన్ : ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు, ప్రయాణికుల సమస్యలు పరిష్కరించేందుకు గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు 9959225795 నంబరుకు కాల్ చేసి సలహాలు, సూచనలు తెలియజేయాలని ఆయన ప్రజలకు సూచించారు.

నేడు జాబ్ మేళా

డోన్ టౌన్ : పట్టణంలోని పాతపేట జెడ్పీ హైస్కూల్‌లో గురువారం ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతికి చెందిన అమర రాజా ఇండస్ట్రీస్ ప్రతినిధులు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లమో పాస్ లేదా ఫెయిల్ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు అందజేత

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి బొగ్గవరపు ధనుంజయ సహకారంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుర్చీలు, టేబుళ్లు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కల్కి సతీష్ కుమార్, జిల్లా చైర్మన్ మారం విష్ణు, సభ్యులు షేక్ వలి బాషా, కమతం మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి అన్నదానం

డోన్ టౌన్ : పట్టణంలోని శ్రీతత్వమసి అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం నుంచి జనవరి 8వ తేదీ వరకు నిత్యాన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు ఆలయ మణికంఠ భక్త బృదం కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాలధారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

కోవెలకుంట్ల: ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని వక్తలు పిలుపునిచ్చారు. కోవెలకుంట్లకు చెందిన సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ధార్మిక సంస్థల సభ్యుల సహకారంతో స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం నుంచి శోభయాత్ర చేపట్టారు. కార్యక్రమానికి నెరవాడకుచెందిన పాండురంగనంద భారతిస్వామి, రుక్మిణి మాత, అనంతానంద భారతిస్వామి తదితరులు హాజరై భక్తులకు ధర్మ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో సమరత సేవా సంస్థ సభ్యులు విష్ణుమనోహర్‌రెడ్డి, లింగన్న, వెంకటసుబ్బయ్య, గార్లపాటి జగదీశ్వరరెడ్డి, రమణారెడ్డి, అమర్‌నాథరెడ్డి, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



శోభయాత్రలో పాల్గొన్న భక్తులు

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

బనగానపల్లె రూరల్ : గ్రంథాలయాలు విజ్ఞాన సంపద కేంద్రాలని రిటైర్డ్ హెచ్‌ఎం శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో అధికారి బషీర్ ఆహమ్మద్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన జరిగింది. రిటైర్డ్ హెచ్‌ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు సెల్ పోన్,టీవీ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీడీసీ ఆర్గనైజర్ భారతి, ఉపాధ్యాయులు మధుమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల : విజ్ఞానం అందించే గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి మధు శేఖర్ అన్నారు. బుధవారం 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొదలుకొని పెద్దల వరకు గ్రంథాలయంలో కథల పుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.



బనగానపల్లె గ్రంథాలయంలో పుస్తక ప్రతర్శనలో పాల్గొన్న విద్యార్థులు

డోన్ టౌన్ : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం స్థానిక గ్రంథాలయంలో అధికారిణి రాధాబాయి పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. పెద్దలకు, పిల్లలకు, ఉపాధ్యాయులకు ఉపయోగపడే పలు రకాల పుస్తకాలను ఆమె పరిచయం చేశారు.జెడ్పీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు దేవేంద్రప్ప ఆధ్వర్యంలో విద్యార్థులు పుస్తకాలను తిలకించారు.

నివాళి

బేతంచెర్ల : ఎమ్మార్పీయస్ జిల్లా గౌరవ సలహాదారుడు బాల మద్దిలేటి ఈనెల 1వ తేదిన అనారోగ్యంతో మరణించడంతో బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో సంతాప సభ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య, రాష్ట్ర కార్యదర్శి తాలుక రాజయ్య, జిల్లా అధ్యక్షుడు రామ సుబ్బయ్య తదితరులు బాల మద్దిలేటి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పూలరాజు, సుబ్బయ్య, లక్ష్మయ్య, మహిళా నాయకు రాలు రాధ, మద్దమ్మ పాల్గొన్నారు.